బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు కృషి

● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రసూన


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రసూన

అమీర్‌పేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండోసారి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి విజయం కోసం టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన పిలుపునిచ్చారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కిషన్‌రెడ్డి గెలుపు కోసం ఆంధ్ర సెటిలర్లను ఏకం చేస్తామన్నారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆమె వివరించారు.


వాటర్ వర్క్స్ డీజీఎం వంశీకి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

అమీర్‌పేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వాటర్ వర్క్స్ డీజీఎం వంశీని కలిసి వినతి పత్రం అందజేశారు. బీజేజేఆర్‌నగర్, బీజేఆర్‌నగర్-2లలో తీవ్ర మంచినీటి సమస్య నెలకొన్నదని పీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమకు ఫిర్యాదులు అందడంతో అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావుకు ఆమె సూచించారు. వెంటనే స్పందించి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వాటర్ వర్క్స్ డీజీఎం వంశీకి అందజేశారు. కార్యక్రమంలో శంకర్‌గౌడ్, గోదాస్ నవీన్, దుర్గా ప్రసాద్, మధుగౌడ్, రజనీకాంత్, దీపక్, రాజేష్, రాజేశ్వరి ఉన్నారు.


చీరలను చూపుతున్న నటి, బిగ్‌బాస్ ఫేమ్ అశ్విని శ్రీ తదితరులు

బంజారాహిల్స్‌లో డి సన్స్ పటోలా ఆర్ట్ ప్రదర్శన

● ప్రారంభించిన నటి, బిగ్‌బాస్ ఫేమ్ అశ్విని శ్రీ

ఖైరతాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లో రోడ్ నం.1లో లేబుల్స్ పాప్- అప్ స్పేస్‌లో రకరకాల చేనేత చీరలతో ఏర్పాటు చేసిన డి సన్స్ పటోలా ఆర్ట్ ప్రదర్శనను నటి, బిగ్‌బాస్-7 ఫేమ్ అశ్విని శ్రీ మంగళవారం ప్రారంభించారు. చేనేతలో లేటెస్ట్ చీరలతో పాటు పటోలా ఆర్ట్ చీరలు, చేనేత కళాకారులు నేసిన చీరలను నేరుగా వినియోగదారులకు విక్రయించే ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో రాజ్‌కోట చీరలు, పటోలా దుపట్టా, పటోలా శాలువాలు, సింగిల్ పటాన్ చీరలు, పటాన్ పటోలా చీరలు, సిల్క్ టిష్యూ పటోలాలతో పాటు పలు రాష్ట్రాల చేనేత ఉత్పత్తిదారులు, సిల్క్ కోఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయని నిర్వాహకులు భవిన్ మక్వానా తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 27న రాత్రి 8.30 వరకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.


లేక్‌వ్యూ పార్కులో హెచ్‌ఎండీఏ, జలమండలి అధికారులు

లేక్‌వ్యూ పార్కు కొలనులోకి వర్షపునీటి పైప్‌లైన్ ద్వారా డ్రైనేజీ వ్యర్థాలు

● పలు సమస్యలపై ఆరా తీసిన అధికారులు

ఖైరతాబాద్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): లేక్‌వ్యూ పార్కులో ఉన్న నీటి కొలనులోకి డ్రైనేజీ మురుగు చేరుతున్న విషయమై మంగళవారం హెచ్‌ఎండీఏ, జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులు ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యపై ఆరా తీశారు. పార్కులో ఉన్న నీటి కొలనుల్లోకి బీజేఆర్ నగర్ బస్తీనుంచి వచ్చే వర్షపు నీటి కోసం వేసిన పైప్‌లైన్‌లోకి కొందరు డ్రైనేజీ కనెక్షన్లను కలుపుకోవడంతో కొలనుల్లోకి దుర్గంధ జలాలు కలుస్తున్నాయి. హుస్సేన్‌సాగర్ నీటిశుద్ధి కేంద్రంలో శుద్ధి చేసిన నీరు కొలనుల్లోకి రావాల్సి ఉండగా అవి చాలా రోజులుగా నిలిచిపోవడం, పార్కులో పచ్చదనం లోపించడం, దుర్వాసన, ఓపెన్ జిమ్ తదితర సమస్యలపై అధికారులు వాకర్లు, వివేకానంద సేవా సమితి ప్రతినిధులతో అధికారులు మాట్లాడారు, బీజేఆర్ నగర్, మహాభారత్ నగర్‌లవైపు ఉన్న ప్రహరీని ఎత్తుగా పెంచుతామని వీలైనంత త్వరగా ఇతర పనులు చేపడుతామని అధికారులు వాకర్లకు హామీ ఇచ్చారు. ఇందులో హెచ్‌ఎండీఏ డీఈ గణేష్, ఏఈ కళ్యాణ్‌కుమార్, జలమండలి ఇంజనీర్ నదీం, జీహెచ్‌ఎంసీ డీఈ చైతన్య, ఏఈ చరణ్, తదితరులు ఉన్నారు.


తెలంగాణ ప్రభుత్వ క్రీడల సలహాదారుగా, న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైన జితేందర్ రెడ్డికి అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించిన వెంగళరావునగర్ నలంద విద్యా సంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాస్ రాజా, తదితరులు

- పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి)


సహర్‌లో భాగంగా బోరబండ సైట్-1లో మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందులో ముస్లింలు

- బోరబండ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి)

బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

ఎంపీ ఆర్.కృష్ణయ్య


మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న 56 బీసీ కులాలకు ఒక్కో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 8 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం వల్ల కొన్ని కులాలకే ప్రయోజనం జరుగుతుందన్నారు. మంగళవారం విద్యానగర్‌లో బీసీ భవన్‌లో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య ఆధ్వర్యంలో 13 బీసీ కులసంఘాల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. ఏపీలో కులానికి ఒక కార్పొరేషన్ ఉందని, తెలంగాణలో కూడా అలా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న 12 ఫెడరేషన్‌లను కార్పొరేషన్‌లుగా మార్చాలని, ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఏంసీఏ, పీజీ, డిగ్రీకోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ట్యూషన్, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, వివిధ బీసీ సంఘాల అధ్యక్షులు అనంతయ్య, నీలవెంకటేష్, సి.రాజేందర్, కోటేశ్వరి, వంశీ కృష్ణ, నిఖిల్‌పటేల్, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణగౌడ్, కృష్ణయాదవ్, నర్సింహగౌడ్, విజయకుమర్‌గౌడ్ పాల్గొన్నారు.

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

హైదరాబాద్ : అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన **సేవా రత్న, విశిష్ట పురస్కారం మరియు జాతీయ స్థాయిలో "వైద్యశ్రీ" అవార్డ్స్ అందుకున్న వడియార మల్లిఖార్జునుడు.**



వైద్యానికి దారి తీసిన విధానం

గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. తీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపాసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

20, 21, 22, 23 తేదీల్లో ఆర్.సి.ఐ రోడ్, దాతు నగర్ కమ్యూనిటీ హాల్ రోడ్ నం.10 దగ్గర, జగదాంబ ట్రేడర్స్ ఎదురుగా, బాలాపూర్, హైదరాబాద్ నందు వైద్యం. ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ.100/-. పెద్దపులిపిరికి **(సైజును బట్టి చార్జి చేయబడును). ఈ పులిపిరి వైద్యం షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా చేయించుకోవచ్చును.** ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9440251969** ను సంప్రదించగలరు. మరిన్ని వివరాలకు youtube: pulipiri mallikarjun లో చూడండి

మల్లి చేతిలో దివ్యమైన మూలికలు

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది మరుక్షణం కట్‌చేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 27 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.

ఇన్‌స్పెక్టర్‌ను కలిసేదెలా.. సమస్య చెప్పుకొనేదెట్లా..!

● విచారణ పేరుతో బంజారాహిల్స్ పీఎస్‌కు తాళం ● బయట నుంచే ఫిర్యాదులు తీసుకొని బాధితులను తిప్పి పంపుతున్న సిబ్బంది


ఏసీపీ కార్యాలయం ముందున్న చిన్నగేటు వద్ద పడిగాపులు గాస్తున్న బాధితులు



బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తాళం వేసి ఉన్న దృశ్యం

హైదరాబాద్ సిటీ, మార్చి 19(ఆంధ్రజ్యోతి): బాధితులు, ఫిర్యాదు దారులతో నిత్యం రద్దీగా ఉండే పోలీస్‌స్టేషన్‌లలో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ ఒకటి. అలాంటి పోలీస్‌స్టేషన్‌కు రెండు రోజులుగా ఉదయం 10గంటల నుంచి రాత్రి వరకు తాళం వేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును కస్టడీకి తీసుకున్న పోలీసులు ఆయన్ను బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఉంచి విచారిస్తున్నారు. విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు తాళం వేయడంతో సాధారణ ప్రజలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలన్నా.. ఫిర్యాదులు చేయాలన్నా.. ఇన్‌స్పెక్టర్‌ను కలిసి సమస్య చెప్పుకోవాలన్నా ఓ ప్రహసనంలా మారింది.

అయితే, వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి కంప్లైంట్స్ తీసుకోవాడానికి బంజారాహిల్స్ ఏసీపీ కార్యాలయం ముందు ఉన్న చిన్న గేటు వద్ద ఓ కానిస్టేబుల్‌ను ఉంచారు. వచ్చిన ఫిర్యాదులను తీసుకుంటున్న కానిస్టేబుల్ సమస్య తీవ్రతను బట్టి స్టేషన్ అడ్మిన్ ఎస్సై, ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం చేరవేస్తున్నారు. నిత్యం వందలమందితో రద్దీగా ఉండే పోలీస్ స్టేషన్‌కు విచారణ పేరుతో తాళం వేయడం ప్రజలకు ఇబ్బందిక

సిటీలో కార్యాలయాలే లేవా?

సెన్సేషన్ కేసుల్లో నిందితులను విచారించడానికి సిటీ కమిషనరేట్ పరిధిలో అనేక కార్యాలయాలు ఉన్నాయి..? టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వంటి సెన్సేషన్ కేసులను బషీర్‌బాగ్‌లో పాత సిటీ పోలీస్ కమిషనరేట్ (ప్రస్తుత సీసీఎస్) పక్కనే ఉన్న సిట్ కార్యాలయంలో విచారించారు. రహస్యంగా, ముఖ్యంగా మీడియా కంటపడకుండా విచారించాలని పోలీసులు భావిస్తే బంజారాహిల్స్‌లోనే అతి పెద్ద కమాండ్ కంట్రోల్‌సెంటర్ ఉంది. దాంతో పాటు.. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ కార్యాలయం, ఇంకా ఇతర కార్యాలయాలు చాలానే ఉన్నాయి. అవన్నీ కాదని నిత్యం రద్దీగా ఉండే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఉంచి విచారించడం, సాధారణ ప్రజలు ఇబ్బందులు గురిచేయడం ఎందుకని కొందరు పెదవి విరుస్తున్నారు.

కాంగ్రెస్‌లోకి సోమాజిగూడ కార్పొరేటర్..!

● దానంను కలిసిన సంగీతాయాదవ్ దంపతులు


ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసిన కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ తదితరులు

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌లో చేరిన అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్ తన వర్గాన్ని బలోపేతం చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే కొంత మంది బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ దంపతులు కూడా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం బంజారాహిల్స్ రోడ్డు నం.3లోని దానం నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రాజకీయ భవిష్యత్ ఇచ్చిన దానంతోనే ప్రయాణిస్తామని వారు స్పష్టం చేశారు.

అన్న మాకు చెప్పనేలేదు..

దానం నాగేందర్ పార్టీ మారడంపై ఖైరతాబాద్ నియోజకవర్గంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో బలమైన నాయకుడిగా దానం నాగేందర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే, ఆయన కనీసం తన అనుచరవర్గాన్ని కూడా సంప్రదించకుండా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరడంతో ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు అలక వహించినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరినప్పుడు అనేకమంది సీనియర్లు దానం నాగేందర్‌తో కలిసినడిచారు. అంతే కాకుండా గత ఎన్నికల్లో కూడా అనేకమంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కానీ, ఇప్పుడు దానం నాగేందర్ వీరందరికి చెప్పకుండా పార్టీ మారడంపై చాలా మంది కినుకు వహించారు. తాము కాంగ్రెస్‌లోనే ఉండిఉంటే మంచి పదవులు వచ్చేవి కదా అంటూ పెదవి విరుస్తున్నారు.


వేడుకల్లో అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

వైభవంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

బంజారాహిల్స్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న ఆమోదగిరి వేంకటేశ్వరస్వామి 36వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారికి ప్రత్యేక సుప్రభాత సేవ అనంతరం అభిషేకం, వాహనసేవలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అపోలో హాస్పిటల్స్ చైర్మన్ సి.ప్రతాప్‌రెడ్డి, చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, ఆలయ అర్చకులు గోవర్ధన భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు.

'ఫిషరీస్' చైర్మన్ పదవిని ముదిరాజ్‌లకు ఇవ్వాలి'

పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ముదిరాజ్‌లకు ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాస్ ముదిరాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని గంగపుత్ర సామాజిక వర్గానికి కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. చైర్మన్ పదవిని ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇస్తున్నట్లు ఆర్డర్‌లో పేర్కొని గంగపుత్ర సామాజిక వర్గానికి ఇవ్వటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

ముదిరాజ్‌లను బీసీ-డీ గ్రూపులో నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వాటిని అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నీలం మధు ముదిరాజ్‌కు మెదక్ ఎంపీ సీటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు రంజిత్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, ఎస్.మహేష్ ముదిరాజ్, పర్వతాలు, సాంబరాజు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

● 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలి

పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు ఏకమై సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సలహాదారులు పిడమర్తి రవి, గజ్జెల కాంతం, తదితరులు మాట్లాడారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చి ఉస్మానియా యూనివర్సిటీ కాలనీగా పేరు పెట్టాలని, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు, ప్రతి ఉద్యమకారుడికి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరే వరకు తమ పోరాటం ఆగదన్నారు. త్వరలోనే అన్ని జిల్లాల్లో పర్యటించి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేస్తామన్నారు. అనంతరం 32 మందితో అడహక్ కమిటీని ప్రకటించారు. ఈ సమావేశంలో బొంకూరి సురేందర్ సన్ని, డాక్టర్ బానోత్ సంజీవ్ నాయక్, డి.నరేష్, ఉపేందర్, ఫణీందర్, రహీమ్, సాంబశివ గౌడ్, అందె కృష్ణ, పద్మశాలి రాజు, డి.శ్రీనివాస్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, బోరెళ్ళి సురేష్, బొమ్మెర సమ్మయ్య, ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన ఎర్రగడ్డ గౌడ సంఘం నాయకులు

గౌడ సంఘం సమస్యలను పరిష్కరించండి

● మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

ఎర్రగడ్డ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గౌడ సంఘం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎర్రగడ్డ గౌడ సంఘం అధ్యక్షుడు దూడల రవి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా సొసైటీలో ఉన్నవారే కొనసాగుతున్నారని ఇతరులకు అవకాశాలు ఇవ్వడంలేదని వారు ఆరోపించారు. తమకు సరైన న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, కాంగ్రెస్ నాయకులు కె.రాజ్ కుమార్ గౌడ్, ఐలయ్య గౌడ్, మధు గౌడ్, అశోక్ గౌడ్, యాకమ్మ, రూప్సీ గౌడ్, పేగాడ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం యాదగిరి

యువత అవినీతిపై పోరాటం చేయాలి

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): యువతీ, యువకులు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో అవినీతిపై పోరాటం చేయాలని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో షహీద్ భగత్‌సింగ్ స్మారక యువజనోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర యువజన శాఖ సహకారంతో యువ కవి - గాయకుల సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మారేది ప్రభుత్వాలు తప్ప పాలన కాదన్నారు. సునీల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జయరాజు, డీవైఎఫ్ఐ నాయకులు కె.విజయ్‌కుమార్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

'హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై పునరాలోచించాలి'

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దుబ్బాక యాదయ్య, బి.పద్మారావు డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడారు. హెచ్‌ఆర్‌ఏ తగ్గింపు బాధాకరమన్నారు. యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పి.సుభాష్, ఎస్.సురేష్, బాబు, బి.డి.రావు, ఎం.రవీందర్ పాల్గొన్నారు.

బేసిక్ మౌంటనీరింగ్ క్యాంప్-46కు ఖైరతాబాద్ విద్యార్థి ఎంపిక


ఉపేందర్

పంజాగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని నిమాస్ దిరంగ్ ప్రాంతంలో జరుగనున్న బేసిక్ మౌంటనీరింగ్ క్యాంప్-46కు ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.ఉపేందర్ ఎంపికయ్యారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 17వరకు జరుగనున్న ఈ క్యాంప్‌లో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్‌ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

పార్క్ చేసిన ద్విచక్రవాహనం చోరీ

యూసుఫ్‌గూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్రవాహనం అపహరణకు గురైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లో నివసించే ఎం.వెంకటరంగారావు మార్కెటింగ్ మనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 9న అర్ధరాత్రి పనులు ముగించుకుని ఇంటికి వచ్చి ఎప్పటి లాగే తన ద్విచక్రవాహనాన్ని ఇంటిముందు పార్క్ చేసి పడుకున్నాడు. మరునటి రోజు ఉదయం చూడగా తన ద్విచక్రవాహనం కనిపించలేదు. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవటతో బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తండ్రిపై చర్యలు తీసుకోవాలని పీఎస్‌లో కుమార్తె ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తల్లిని హింసిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న తన తండ్రిపై చర్యలు తీసుకోవాలని కుమార్తె మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతీనగర్‌కు చెందిన ఇప్పావుల శ్రీనివాస్, రేఖ దంపతుల కుమార్తె శ్రీయ. అయితే, ఇటీవల శ్రీయకు తన అమ్మమ్మ అరుణబాయి రహ్మత్‌నగర్‌లో ఉన్న ఇంటిని గిఫ్ట్‌గా రాసిచ్చింది. శ్రీయ తన ఉన్నత చదువుల కోసం ఆ ఆస్తిని కె.నూకరాజుకు అమ్మింది. తన తండ్రి ఇటీవల ఆ ఆస్తిలోకి చొరబడి బీభత్సం సృష్టించారని, తన చిన్నతనం నుంచి ఎప్పుడూ బాధ్యతగా వ్యవహరించలేదని, 8ఏళ్ల వయసు నుంచి అమ్మమ్మ ఇంట్లోనే ఉంటున్నానని, అనేక సోషల్ మీడియాలలో తన తల్లి, కుటుంబ సభ్యుల గురించి అనుచిత వీడియోలు పోస్ట్ చేశాడని మధురానగర్ పోలీసులకు శ్రీయా ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టాస్కుల పేరుతో రూ.95 వేలు మాయం

యూసుఫ్‌గూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): టాస్కుల పేరుతో ఓ యువతిని ట్రాప్ చేసిన సైబర్ నేరగాళ్లు రూ.95వేలు మాయం చేశారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ ప్రాంతానికి చెందిన వాణి ప్రైవేట్ ఉద్యోగి. గత నెల 25న ఆమెకు గుర్తు తెలియని నంబర్ నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. తాను పంపే టాస్కులకు రేటింగ్ ఇస్తూ నగదు పంపితే చివరగా భారీగా నగదు ఇస్తామని ఆ మెసేజ్‌లో పేర్కొన్నారు. నమ్మిన వాణి ఆన్‌లైన్‌లో మొదట కొన్ని డబ్బులు పంపగా వారు కొంత మొత్తం అదనంగా మళ్లీ పంపిచారు. దీంతో ఆమె పలుదఫాలుగా మొత్తం రూ. 95వేలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించింది. నగదు తిరిగి పంపించకపోవడంతోపాటు మెసెజ్‌లకు స్పందించకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జింక కొమ్ములు అమ్మేందుకు యత్నం

● ఇద్దరిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

● రెండు కొమ్ములు స్వాధీనం



జింక కొమ్ములతో నాగాచారి, శోభన్‌బాబు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): జింక కొమ్ములను అమ్మేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిసి పట్టుకున్న నిందితులను బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లాకు చెందిన శోభన్‌బాబు సికిందల్‌పూర్‌లో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. వరంగల్ జిల్లాకు చెంది న బోనాల నాగాచారికి (గోల్డ్ స్మిత్) శోభన్‌బాబుతో కొద్దిరోజుల క్రితం పరిచయం ఏర్పడింది. అలా ఇద్దరూ ఫోన్ నంబర్‌లు మార్చుకొని అప్పుడప్పుడు మాట్లాడుకునేవారు. ఈ క్రమంలో ఒకటి రెండు సార్లు అడివిలో దొరికే పలు రకాల పిట్టల మాంసాన్ని శోభన్‌బాబు నాగాచారి అమ్మాడు. సికింద్రాబాద్‌లో జింక కొమ్ములకు చాలా డిమాండ్ ఉందని, వాటిని సంపాదిస్తే మంచి రేటుకు అమ్మి సొమ్ము చేసుకుందామని నాగాచారి చెప్పాడు. దాంతో శోభన్ జింక కొమ్ముల కోసం ఆరా తీసి, సూరారంలో ఒక వ్యక్తి వద్ద జింక కొమ్ముల జాడ తెలుసుకొని రూ.2000లు చెల్లించి రెండు కొమ్ములు కొనుగోలు చేశాడు. వాటిని తెచ్చి నాగాచారికి ఇచ్చాడు. సికింద్రాబాద్ మార్కెట్లో వాటిని అమ్మకానికి పెట్టి అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలని పథకం వేశారు. ఇంతలో విశ్వసనీయ సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ పోలీసులు, మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిసి నిందితులను అదుపులోకి తీసుకొని రెండు జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం నిందితులను బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

ఉద్యమకారులను గుర్తించాలి

పంజాగుట్ట, మార్చి 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు ఏకమై సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సలహాదారులు పిడమర్తి రవి, గజ్జెల కాంతం, తదితరులు మాట్లాడారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చి ఉస్మానియా యూనివర్సిటీ కాలనీగా పేరు పెట్టాలని, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు, ప్రతి ఉద్యమకారుడికి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరే వరకు తమ పోరాటం ఆగదన్నారు. త్వరలోనే అన్ని జిల్లాల్లో పర్యటించి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేస్తామన్నారు. అనంతరం 32 మందితో అడహక్ కమిటీని ప్రకటించారు. సమావేశంలో సురేందర్ సన్ని, డాక్టర్ బానోత్ సంజీవ్ నాయక్, డి.నరేష్, ఉపేందర్, ఫణీందర్, రహీమ్, సాంబశివ గౌడ్, అందె కృష్ణ, పద్మశాలి రాజు, డి.శ్రీనివాస్ గౌడ్, రాజేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలు చేయాలి

- దేశవ్యాప్త సమ్మె తాత్కాలిక విరమణ
- కరోనా సమయంలో మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- లంచ్ అవర్ మీటింగ్‌లో మర్రి రాఘవయ్య



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాఘవయ్య, తదితరులు

చిలకలగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా మే ఒకటవ తేది నుంచి తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు, పాత పెన్షన్ అమలు చేసే వరకు పోరాటం తప్పదని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రెల్వేమెన్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య హెచ్చరించారు. సికింద్రాబాద్, రైల్ నిలయం లాన్‌లో మంగళవారం లంచ్ అవర్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మర్రి రాఘవయ్య ప్రసంగిస్తు కార్మికులు, ఉద్యోగుల కృషితో భారతీయ రైల్వేలు గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం ఆదాయం పెంచుకోగలిగిందని, కనీస వేతనం రూ.32500 రుపాయలుగా నిర్ణయించాలని, ప్రయివేటీకరణ, అవుట్ సోర్సింగ్, ప్రయివేటీకరణ మానుకోవాలని సూచించారు. కోవిడ్ సమయంలో విధి నిర్వహణలో మరణించిన 3500 మందికి తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఏడవ వేతన సంఘంలో అవకతవకలు సవరించాలని, 8వ వేతన సంఘం ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ఆర్థిక శాఖ, కార్మిక సంఘాలతో(జేసీఎం) న్యూ ఢిల్లీలో మార్చి 14న జరిపిన చర్చలో పెన్షన్ కమిటీ ఏర్పాటు చేసి అందరి సలహాలు, సూచనలతో పాత సెన్షన్ అమలుకు తగు నిర్ణయం తీసుకుంటామని వారి హామీ మేరకు దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. భారతీయ రైల్వేలతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం 19వ తేది సమ్మె నోటీసు అందజేయవలసినది తాత్కాలికంగా విరమించినట్లు తెలిపారు. కార్యక్రమమంలో ఎంప్లాయిస్ సంఘ్ అధ్యక్షుడు ఎ.ప్రభాకర్, జాయింట్ జనరల్ సెక్రటరీలు భరణీ భాను ప్రసాద్, రాజగోపాల్ సహాయ కార్యదర్శులు యం. రుద్రారెడ్డి సత్యవాణి, మీడియా ప్రతినిధి షెక్ రవూఫ్‌తో పాటు భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

సివరేజ్ పనుల పరిశీలన

అడ్డగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్‌లోని ఇందిరాలక్ష్మీనగర్ బస్తీలో జరుగుతున్న సివరేజ్ పైప్‌లైన్ పనులను అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరగతి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో జలమండలి ఏఈ స్రవంతి, బీఆర్‌ఎస్ నాయకులు మధు, శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, మనోహర్, వడ్లూరి రవి, మల్లేష్, అంజమ్మ, శ్రీశైలం, బస్తీవాసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఇబ్బందులు లేకుండా చూస్తాం

- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

అడ్డగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): "ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద టైమర్ సమయాన్ని పెంచాలి" ఆంధ్రజ్యోతిలో వచ్చిన శీర్షికకు నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు స్పందించారు. బేగంపేట్ నుంచి హరి హరి కళాభవన్, బాటా చౌరస్తా నుంచి ప్యాట్నీ సెంటర్, రైల్ నిలయం నుంచి సంగీత్ వైపు వచ్చే సిగ్నళ్ల వద్ద ఉద యం సాయంత్రం సమయాన్ని పెంచేందుకు ఆయా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు ఇస్తామని ఏసీపీ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా బాటా చౌరస్తా నుంచి ప్యాట్నీ సెంటర్, తాజ్‌మహల్ హోటల్ నుంచి ప్యాటీ సెంటర్ వైపున ఫ్రీ లెఫ్ట్‌లను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

లష్కర్ సాధన సమితి కన్వీనర్‌గా వెంకటేశ్వరరావు

బౌద్ధనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): లష్కర్ సాధన సమితి సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా సీతాఫల్‌మండికి చెందిన కొండల్ వెంకటేశ్వరరావు నియామితులయ్యారు. మంగళవారం సీతాఫల్‌మండి కార్యాలయంలో లష్కర్ సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించే వరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అన్ని రాజకీయపార్టీ నేతలు, బస్తీవాసులను కలుపుకుని ప్రత్యేక జిల్లా కోసం పోరాడతామన్నారు.


లేడీ రిప్రజెంటీవ్‌గా నామినేషన్ వేస్తున్న న్యాయవాది పుష్పలత

28న సికింద్రాబాద్ కోర్టులో ఎన్నికలు

- హోరాహోరీగా ప్రచారం

అడ్డగుట్ట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఎన్నికలు జరుగనున్నాయి. కోర్టు మహిళా న్యాయవాది పుష్పలత లేడి రిప్రజెంటీవ్‌గా (ప్రతినిధి)గా మంగళవారం కోర్టు ఆవరణలో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి లాయర్ రామయ్య నాయుడుకు అందజేశారు. 28న రోజు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని పుష్పలత తెలిపారు. కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులను తనను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు.


సదస్సులో మాట్లాడుతున్న జ్యోతి బాపూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు, తదితరులు

మహాత్మాజ్యోతిబాపూలే నేటి తరానికి ఆదర్శం

- పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

తార్నాక, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మహాత్మాజ్యోతిబాపూలే ఆలోచనా విధానాన్ని నేటి తరానికి అందించాలని ఉస్మానియా యూనివర్సిటీ జ్యోతి బాపూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా.చలమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఓయూలోని మహాత్మా జ్యోతి బాపూలే రీసెర్చ్ సెంటర్‌లో మంగళవారం నేషనల్ సింపోజియం కమ్ షార్ట్ టర్మ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్స్ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే లోతైన భావజాలాన్ని పరిశోధించడంతో పాటు, ఆధునిక సామాజిక, రాజకీయ రంగాల్లో వాటిని అన్వయించాలని అభిప్రాయపడ్డారు. నేటి యువత జ్యోతి బాపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు, పరిశోధకులు పూలే భావజాలాన్ని విభిన్న కోణాల్లో అన్వేషించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డా.అంజులిస్ కురియన్, ప్రొ.డా. ఖాజా మొహినుద్దీన్, డా.సి.హెచ్ శృతి, యూజీసీ డీన్ ప్రొ.జి. మల్లేషం, ప్రొ.సిహెచ్ శ్రీనివాస్, ప్రొ.మంగు, డా.సయ్యదా ఆజీమ్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

- ముగ్గురి రిమాండ్


నిఖిల్ ఫ్రాన్సిస్ తరుణ్‌కుమార్ తునీష్

బౌద్ధనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి మేడిబావిలో మద్యం మత్తులో వీరంగం సృష్టించిన కేసులో ముగ్గురు యువకులను మంగళవారం చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ అనుదీప్, అడ్మిన్ ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం... సీతాఫల్‌మండి మేడిబావిలో నిఖిల్ ఫ్రాన్సిస్(22) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. స్నేహితులైన మెట్టుగూడ ఆలుగడ్డబావికి చెందిన తరుణ్‌కుమార్ (23), చిలకలగూడ క్రిందిబస్తీకి చెందిన తునీష్(20)లతో కలిసి నిఖిల్ ఫ్రాన్సిస్ ఆదివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మేడిబావిలో ఇంట్లో మద్యం తాగారు. తాగిన మైకంలో ముగ్గురు యువకుల మధ్య గొడవ రావటంతో ఒకరికొకరు కేకలు వేస్తూ ఇంట్లో వీరంగం చేశారు. దీంతో బస్తీవాసులు యువకులను నిలదీయగా తాగిన మైకంలో ఉన్న వారు రెండో అంతస్తు నుంచి ఖాళీ బీరు బాటిల్స్‌ను స్థానికులపై విసిరారు. దీంతో స్థానిక నివాసి అక్కు నర్సింగరావు(42)కు గాయాలయ్యారు. గాయపడిన అతనిని గాంధీ ఆస్పత్రికి తరలించగా మెడవెనుక భాగంలో ఆరుకుట్లు వేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకన్న పోలీసులు మంగళవారం చిలకలగూడలో ముగ్గురు యువకులు నిఖిల్ ఫ్రాన్సిస్, తరుణ్‌కుమార్, తునీష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్, అడ్మిన్ ఎస్సై తెలిపారు.

ఓపీఎం, రూ.15 లక్షలు నగదు స్వాధీనం

రెజిమెంటల్‌బజార్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై నగదు, ఓపీఎం మత్తు మందును తరలిస్తున్న వ్యక్తిని మార్కెట్ పోలీసులు అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మోండా మార్కెట్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా బైక్ పై వెళ్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద రూ.15 లక్షల నగదు, 120 గ్రాముల ఓపీఎం లభించింది. డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రా లు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నుంచి ప్రేమ్‌గిరి అనే వ్యక్తి పంకజ్‌జైన్ దగ్గర నుంచి డబ్బులు తీసుకో ఎక్కడ ఇవ్వాలో చెబుతానని చెప్పాడని హవాలా డబ్బులు అని పట్టుబడిన రాజేందర్‌నగర్‌కు చెందిన రమేష్ కుమావాత్ పోలీసులకు తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

గుండెపోటుతో ఆటోలోనే డ్రైవర్ మృతి

బోయినపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులను తమ ఇళ్లలో వదిలి వస్తున్న ఓ ఆటోడ్రైవర్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన కేతావత్ కిషన్‌నాయక్(40)కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. బోయినపల్లికి చెందిన వివిధ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను తన ఆటోలో తీసుకుని వెళ్తుంటాడు. మంగళవారం ఉదయం ఆటో నడుపుతున్న కేతావత్ కిషన్‌నాయక్‌కు బోయినపల్లి వీఆర్ ఆస్పత్రి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్దకు రాగానే గుండెపోటు వచ్చింది. ఈ క్రమంలో ఆటో అదుపుతప్పి కరెంట్ స్తంభానికి ఢీకొట్టడంతో కిషన్‌నాయక్ కిందపడిపోయాడు. స్థానికులు బోయినపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మీట్ అండ్ గ్రీట్‌లో మాట్లాడుతున్న ఈటల రాజేందర్, తదితరులు

అతివేగంగా అప్పులు చేసిన తెలంగాణ

మారేడుపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో అతి వేగంగా అప్పులు చేసిన స్టేట్‌గా తెలంగాణ నిలిచిందని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మారేడుపల్లి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో భాగంగా మారేడుపల్లి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గత పాలకులు ప్రభుత్వ భూములను అమ్ముకుని వడ్డీలు మాత్రమే కట్టారని ఆరోపించారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ధైర్యాన్ని నింపి వైద్య సేవలను అందించారన్నారు. ప్రపంచ దేశాల్లో ఐదవ ఆర్థిక వ్యవస్థగా మార్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 66 సాధ్యం కానీ హామీలు ఇచ్చిందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. తాను మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న నేపథ్యంలో తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రావు, ప్రధాన కార్యదర్శి సికే నర్సింగ్ రావు, పలువురు పాల్గొన్నారు.

జింక కొమ్ములు అమ్మేందుకు యత్నం

- ఇద్దరిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు
- రెండు కొమ్ములు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): జింక కొమ్ములను అమ్మేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిసి పట్టుకున్న నిందితులను బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లాకు చెందిన శోభన్‌బాబు సికిందల్‌పూర్‌లో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. వరంగల్ జిల్లాకు చెందిన బోనాల నాగాచారికి (గోల్డ్ స్మిత్) శోభన్‌బాబుతో కొద్దిరోజుల క్రితం పరిచయం ఏర్పడింది. అలా ఇద్దరూ ఫోన్ నంబర్‌లు మార్చుకొని అప్పుడప్పుడు మాట్లాడుకునే వారు. ఈ క్రమంలో ఒకటి రెండు సార్లు అడవిలో దొరికే పలు రకాల పిట్టల మాంసాన్ని శోభన్‌బాబు నాగాచారి అమ్మాడు. సికింద్రాబాద్‌లో జింక కొమ్ములకు చాలా డిమాండ్ ఉందని, వాటిని సంపాదిస్తే మంచి రేటుకు అమ్మి సొమ్ము చేసుకుందామని నాగాచారి చెప్పాడు. దాంతో శోభన్ జింక కొమ్ముల కోసం ఆరా తీసి, సూరారంలో ఒక వ్యక్తి వద్ద జింక కొమ్ముల జాడ తెలుసుకొని రూ.2000 లు చెల్లించి రెండు కొమ్ములు కొనుగోలు చేశాడు. వాటిని తెచ్చి నాగాచారికి ఇచ్చాడు.

సికింద్రాబాద్ మార్కెట్లో వాటిని అమ్మకానికి పెట్టి అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలని పథకం వేశారు. ఇంతలో విశ్వసనీయ సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ పోలీసులు, మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిసి నిందితులను అదుపులోకి తీసుకొని రెండు జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం నిందితులను బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.



పోలీసులు అదుపులో ఇద్దరు నిందితులు, వారి చేతిలో జింక కొమ్ములు


క్యారం బోర్డు ఆడుతున్న శ్రీధర్, స్వామి తదితరులు

సీనియర్ సిటిజన్స్‌కు క్రీడలు అవసరం

చిలకలగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా రిటైర్డ్ రెల్వేమెన్ ఫెడరేషన్ చిలకలగూడ కేంద్రీయ కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం, హైదరాబాద్ డివిజన్ కార్యాలయంలో డేకేర్ సెంటర్, వివిధ ఆటల క్రీడా సామగ్రిని జాతీయ అధ్యక్షుడు సగరం శ్రీధర్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సీనీయర్ సిటిజన్ ఆటలు, క్రీడలు, పుస్తక పఠనంతో ఉల్లాసంగా గడపాలని తెలిపారు. కార్యక్రమమంలో ఫెడరేషన్ ప్రతినిధులు యుగంధర్, కె.యన్.స్వామి, గిరిజ, బాబురావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


దేవేందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న వంగా బాలరాజ్‌గౌడ్ తదితరులు

ఐక్యత లేకపోవడం వల్లే బీసీల వెనుకబాటు

- మాజీ హోం మంత్రి దేవేందర్‌గౌడ్

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాజ్యాధికార సాధనకు బీసీలు కృషి చేయాలని మాజీ హోం మంత్రి టి.దేవేందర్‌గౌడ్ అన్నారు. ఆదర్శ కిరణం సంస్థ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వెనుకబడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్, సంస్థ చైర్మన్ వంగాల బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ విజేత అంబేడ్కర్ కళాశాల జట్టు

రాంనగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ముగిశాయి. పలు కళాశాలలకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. అంబేడ్కర్ కళాశాల జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా నిలిచింది. సర్దార్ పటేల్ కళాశాల జట్టుపై 9-2 తేడాతో గెలుపొందింది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీల సెక్రటరీ డాక్టర్ కె.కృష్ణ, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్‌తోపాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ షీల్డులు అందజేశారు.

ధర్మసమాజ్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జీల నియామకం

బర్కత్‌పుర, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలను నియమిస్తున్నట్లు ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారథన్ మహరాజ్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అన్నెల లక్ష్మణ్, భువనగిరి ఇన్‌చార్జిగా దుర్గాప్రసాద్ మహరాజ్, సికింద్రాబాద్‌కు రాసాల వినోద్‌యాదవ్, చేవేళ్లకు రాఘవేంద్ర ముదిరాజ్, నల్లగొండకు తలారి రాంబాబు, కరీంనగర్‌కు చిలువేరు శ్రీకాంత్, నిజామాబాద్‌కు సుమన్, హైదరాబాద్‌కు హరీష్‌గౌడ్, వరంగల్‌కు సుమన్, మహబూబాబాద్‌కు రవ్వభద్రమ్మ, మహబూబ్‌నగర్‌కు జి. రాకేష్‌ను నియమించినట్లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్‌పై మరోసారి కమలం జెండా

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బర్కత్‌పుర, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో మరోసారి కమలం జెండా ఎగిరి తీరుతుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మరో 11 ఎంపీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. మంగళవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అధ్యక్షతన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశమంతా ప్రధాని మోదీ ప్రభంజనం వీస్తుందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి రానుందని తెలిపారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర నేత గీతామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

కిషన్‌రెడ్డి సమక్షంలో పలువురు బీజేపీలో చేరారు. డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యనిపుణులు కేఎస్ సోమశేఖర్‌రావు, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన మల్లారెడ్డి, పలువురు మహిళా కార్యకర్తలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అడపా చంద్రమౌళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పుట్టా పాండురంగయ్య, చుక్కా జగన్, శ్యామ్‌రాజ్, ఎడెల్లి అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తండ్రిపై చర్యలు తీసుకోవాలని పీఎస్‌లో కుమార్తె ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తల్లిని హింసిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న తన తండ్రిపై చర్యలు తీసుకోవాలని కుమార్తె మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతీనగర్‌కు చెందిన ఇప్పావుల శ్రీనివాస్, రేఖ దంపతుల కుమార్తె శ్రీయ. అయితే, ఇటీవల శ్రీయకు తన అమ్మమ్మ అరుణబాయి రహ్మత్‌నగర్‌లో ఉన్న ఇంటిని గిఫ్ట్‌గా రాసిచ్చింది. శ్రీయ తన ఉన్నత చదువల కోసం ఆ ఆస్తిని కె.నూకరాజుకు అమ్మింది. తన తండ్రి ఇటీవల ఆ ఆస్తిలోకి చొరబరి బీభత్సం సృష్టించారని, తన చిన్నతనం నుంచి ఎప్పుడూ బాధ్యతగా వ్యవహరించలేదని, 8ఏళ్ల వయసు నుంచి అమ్మమ్మ ఇంట్లోనే ఉంటున్నానని, అనేక సోషల్ మీడియాలలో తన తల్లి, కుటుంబ సభ్యుల గురించి అనుచిత వీడియోలు పోస్ట్ చేశాడని మధురానగర్ పోలీసులకు శ్రీయా ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో లాప్‌టాప్‌ల దొంగ అరెస్టు

- 10 లాప్‌టాప్‌లు స్వాధీనం



నిందితుడిని అరెస్ట్ చేసి వివరాలు వెల్లడిస్తున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల నుంచి బ్యాగ్‌లను కాజేసి అందులో ఉన్న లాప్‌టాప్‌లను యాప్‌లలో విక్రయిస్తున్న నిందితుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి అతడి నుంచి 10 లాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిసన మీడియా సమావేశంలో రైల్వే ఎస్పీ సలీమా, డీఎస్పీ జావిద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు మాట్లాడుతూ కరాటకకు చెందిన శ్రీశైల్ బోసంగి(29) బీఎస్సీ మ్యాథమెటిక్ చదువుకుని బెంగుళూర్‌లో టెక్ మహీంద్రలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేసేవాడు. ఇతని ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. ఏడాది క్రితం బతుకు దేరువు కోసం సికింద్రాబాద్ గోపాలపురంలోని శివాజీ నగర్‌లో అద్దెకు ఉంటున్నాడు. సులువుగా డబ్బు సంపాదించాలని అనుకున్న బోసంగి ప్రతి రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎంట్రీ ఇస్తాడు. రైల్వే స్టేషన్‌లో వెయింటింగ్ హాలులో ఆదమరిచి నిద్రపోతున్న ప్రయాణికులను టార్గెట్ చేసి కాసేపట్లో రైలు కదులుతుందని అనుకున్న సమయంలో చోరీకి ప్లాన్ వేస్తాడు. ప్రయాణికుడిలా నటిస్తూ పక్కనే కూర్చుంటాడు. తన వెంట ఉన్న బ్యాగును అక్కడ పెట్టి పక్కనే ఉన్న ప్రయాణికుడి బ్యాగును దొంగలించి పారిపోతాడు. ఏడాది కాలంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో లాప్‌టాప్‌లు చోరీ అవుతుందని విరివిగా సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు అనేక ఫిర్యాదులు రావడంతో రైల్వే డీఎస్పీ జావిద్, సీఐ సాయి ఈశ్వర్ గౌడ్, ఎస్సై రమేష్, మాజీద్‌లు ప్రత్యేక టీంను ఏర్పాటు చేశాడు. క్రైమ్ కానిస్టేబుళ్లు హరిలాల్, భవాని శంకర్, మహీపాల్ రెడ్డిలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మాటు వేసి బోసంగిని అదుపులోకి తీసుకుని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో ఆరు లాప్‌టాప్‌లు ఉన్నాయి. జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. తాను ఏడాది నుంచి ఇప్పటి వరకు 10 లాప్‌టాప్‌లు దొంగతనం చేశానని విచారణలో వెల్లడైంది. నిందితుడి నుంచి రూ. 6 లక్షలు విలువ చేసే పది లాప్‌టాప్‌లు, రూ.50 వేలు విలువ చేసే ఐపోన్, బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

యాప్‌లో విక్రయిస్తాడు...

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల నుంచి లాప్‌టాప్‌లు చోరీ చేసి ఇంటికి వెళ్లిపోతాడు. ఇంటి నుంచే క్యాష్‌పై, క్యాష్, పిక్ యాప్‌లో తన వద్ద లాప్‌టాప్‌లు ఉన్నాయంటూ పోస్టు చేస్తాడు. ఎక్కువగా కర్నాటక ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్లకే లాప్‌టాప్‌లను విక్రయించేవాడు. గతంలో కూడా ఇతర రాష్ట్రాల్లో పది చోరీ కేసులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.